క్లుప్తంగా

18న కల్యాణ మహోత్సవం

భువనగిరి : ఈ నెల 18న శ్రీ మద్విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి కల్యాణం, ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బ్రహ్మంగారి దేవాలయ కార్యదర్శి కోల్లోజు సతీష్ గురువారం ఒక ప్రకటలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి భక్తులు, స్థానికులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

రైతులను ఆదుకోవాలి

తుర్కపల్లి: అకాల వర్షం, ఈదురు గాలులతో నష్టపోయిన మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం మండల కే ంద్రంలో నష్టపోయిన మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదురు గాలులతో పంట తీవ్రంగా రాలి నెలపాలైందని ప్రభుత్వం తోటలను పరిశీలించి బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కొండ లింగయ్య, నర్సింహులు, తలారి మాతయ్య, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ గురువారం ఆ కాలనీవాసులు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు కాలనీవాసలు మాట్లాడుతూ .. డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాజు, గటు రాజు, శ్రీనవాస్, వెంకటేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

చౌటుప్పల్ : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగానికి ఆచరణకు సాధ్యమవ్వని హామీలు ఇచ్చి రైతులతో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో మాత్రం సాకులు చెబుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల వరకు రైతులను నమ్మించే ప్రయత్నం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాటమార్చారని ఆరోపించారు. రైతుబంధు ఎప్పటి వరకు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

వాషింగ్ సెంటర్‌లో చోరీ

భువనగిరి క్రైమ్ : పట్టణంలోని టీచర్స్ కాలనీ సమీపంలోని వాషింగ్ సెంటర్‌లో దొంగతనం జరిగిన సంఘటన గురువారం జరిగింది. కాలనీ సమీపంలోని మహ్మమ్మద్ సలీం వాషింగ్ సెంటర్‌లో బుధవారం షాపును మూసివేసి గురువారం ఉదయం తెరిచేందుకు రాగా షటర్ తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దుకాణంలోకి వెళ్లి చూడగా టీవీ, కూలర్ దొంగిలించినట్లు గుర్తించారు. బాధితుడు పట్టణ పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

అదుపుతప్పి ఆటో బోల్తా



బోల్తా పడిన ఆటో

ఆలేరురూరల్: అదుపుతప్పి ఆటో బోల్తా పడడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటన ఆలేరు మండలంలోని కొలనుపాకలో గురువారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలతో కొలనుపాక నుంచి ఆలేరు వైపు వెళ్తున్న ఆటో అదుపుతప్పి కొలనుపాకలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న ఎండీ వీరు తల, కాళ్లు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

యాదగిరిగుట్ట: పట్టణంలోని గుండ్లపల్లికి చెందిన గంధమల్ల నరేష్ తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా.. ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. దీంతో నరేష్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడిన నరేష్‌ను స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

పాలసంఘం మాజీ చైర్మన్ మృతి

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం పాల సంఘం మాజీ చైర్మన్ మందడి భగవంత రెడ్డి(65) గురువారం ఉదయం మృతిచెందాడు. నార్మాక్స్ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనవెంట కడారి శ్రీనివాస్, కొండ కింది నాగిరెడ్డి, మందడి గోపాల్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సతీష్‌యాదవ్ పాల్గొన్నారు.

సాత్వికకు పరామర్శ

గుండాల : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇటీవల మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో గాయపడిన గిరికత్తుల సాత్వికను గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

అసంపూర్తిగా 'మన బస్తీ-మన బడి'

- మోత్కూరు జెడ్పీ హైస్కూల్‌కు 'మన బస్తీ- మనబడి' కింద రూ.54 లక్షలు మంజూరు
- ఏడాది క్రితం పనులు ప్రారంభమైనా నేటికీ పూర్తికాని వైనం
- పాఠశాలలు మొదలయ్యేసరికి పనులు పూర్తి చేయాలని డిమాండ్



పిల్లర్ల దశలో ఉన్న డైనింగ్ హాల్, కిచెన్ షెడ్



అసంపూర్తిగా ఉన్న తరగతి గది



పిల్లర్ల దశలో ఉన్న బాత్‌రూమ్‌లు

మోత్కూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతోపాటు తరగతి గదుల మరమ్మతులు చేపట్టడానికి గత ప్రభుత్వం మన ఊరు - మనబడి, మన బస్తీ-మనబడి పథకం ప్రవేశపెట్టింది మన బస్తీ-మనబడి కార్యక్రమంలో భాగంగా మోత్కూరు జిల్లా ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి అప్పటి ప్రభుత్వం రూ.54 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, ల్యాట్రిన్, టాయిలెట్స్ (బాలురు, బాలికలకు), తరగతి గదులకు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఈ పనులు చేసేందుకు టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ గతేడాది పనులు ప్రారంభించారు. అయితే ఆ పనులు నేటికీ పూర్తి కాలేదు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, ల్యాట్రిన్స్, టాయిలెట్స్ బేస్‌మెంట్, పిల్లర్ల స్థాయిలోనే అర్థాంతరంగా నిలిచి పోయాయి. పిల్లర్స్‌తో అసంపూర్తిగా ఉన్న తరగతి గదికి స్లాబ్ వేసి గోడలు పూర్తి చేశారు. ఎలక్ట్రిషియన్, పెయింటింగ్, ఫ్యాన్లు, దర్వాజలు, కిటికీలు బిగించాల్సి ఉంది. అయితే సుమారు రూ.25 లక్షల పనులు చేసినప్పటికీ ఒక్క పైసా రాలేదని సదరు కాంట్రాక్టర్ వాపోతున్నారు.

ఏడేళ్లయినా పూర్తికాని కళావేదిక

పాఠశాలలో కళా వేదిక నిర్మాణం పనులు ఏడేళ్లగా సాగుతూనే ఉన్నాయి. ఏడేళ్ల క్రితం పాఠశాలలో కళా వేదిక నిర్మాణం కోసం అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ రూ.2.50 మంజూరు చేశారు. అయితే ఇప్పటికీ కళావేదిక పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఇంకా సీలింగ్, డిజైన్, ఎలక్ట్రిక్ ఫిక్షేషన్, పిల్లర్లు, డిజైన్, పెయింటింగ్ తదితర పనులను పూర్తి చేయాల్సి ఉంది. ఈ ఏడాది బడులు మొదలయ్యే సరికి పాఠశాల రూపురేఖలు మారతాయనుకుంటే.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారైందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికై నా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల పునఃప్రారంభించే నాటికీ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తా..



పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. విద్యా శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో అసంపూర్తి పనులపై వివరిస్తా. త్వరిత గతిన పనులు పూర్తయ్యే విధంగా కృషి చేస్తా.

– తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, జెడ్పీహెచ్‌ఎస్, మోత్కూరు

రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం



దుబ్బాకలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ కిసాన్‌మోర్చా నాయకులు

రామన్నపేట : ,రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోసను పట్టించు పట్టించు కోవడం లేదని బీజేపీ జిల్లా నాయకుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గుండాల అంజయ్య అన్నారు. గురువారం మండలంలోని దుబ్బాక గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల యజమానులు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. వడ్లు మంచిగా ఉన్నప్పటికీ బీ గ్రేడ్‌గా పరిగణిస్తున్నారన్నారు. కాంటా వేసిన నాలుగైదు రోజులకు దిగుమతి చేసుకోవడం వల్ల మిల్లర్లు తరుగు రాస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం రాజకీయాలు మానుకొని రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము యాదయ్య, గట్టు బాల్‌రెడ్డి, క్యాస సత్యనారాయణ, మామిండ్ల క్రిష్ణ, రాపోలు రమేష్, సింగం లింగస్వామి, హన్మంతరావు, బాత్క అశోక్, మహేందర్, జలక వీరేశం, క్రిష్ణమాచారి, శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి, వీరస్వామి, మల్లారెడ్డి, భిక్షం, లింగారావు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగంతో దిగుబడి అంచనా



కాల్వపల్లిలో పంటకోత ప్రయోగం చేస్తున్న అధికారులు

రాజాపేట : పంట కోత ప్రయోగాలతో దిగుబడిని అంచనా వేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిణి అనూరాధ అన్నారు. గురువారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో రాష్ట్ర, జాతీయ గణాంక శాఖ పర్యవేక్షణలో వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ యా సంగిలో వరి దిగుబడి అంచనాలను రూపొందించడానికి పంట కోత ప్రయోగం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల గణాంకాల అధికారి శ్రీకాంత్, ఏఈఓ భవ్యత, రైతులు ఇంజ అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం



చౌటుప్పల్ : వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కుప్పల మధ్య నిలిచిన వర్షపునీరు



చౌటుప్పల్ : టార్పాలిన్‌పై నిలిచిన వర్షపునీటిని తొలగిస్తున్న మహిళా రైతు

భువనగిరి : పట్టణంలో గురువారం సాయంత్రం తేలికపాటి వర్షం కురుసింది. ఎండ వేడిమితో ఇబ్బందులు పడిన జనం ఒక్కసారిగా చల్లబడిన వాతావరణంతో ఉపశమనం పొందారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం కుప్పలు, తూకాలు వేసిన బస్తాలు తడిశాయి. వర్షం నీటి ప్రవాహానికి ధాన్యం కొట్టుకుపోయింది. కుప్పల నడుమ, ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లపై వర్షపునీరు నిలిచింది. అకాల వర్షం కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ ఉన్న రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా గురువారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కుప్పల్లోకి వర్షపు నీరు చేరింది. తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం వర్షం కురిసింది. దీంతో ధాన్యం కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.

వలిగొండ : మండలవ్యాప్తంగా గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలులకు రెడ్లరేపాక మదిర గ్రామం మర్లపాడుకు చెందిన కొమురెల్లి రాం రెడ్డి కి చెందిన ఇంటి పైకప్పు లేచిపోయింది.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలోని సంకల్పసిద్ధి శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని గురువారం అంత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అలయ అర్చకులు ప్రధాన మహాశక్తి ప్రాయశ్చిత్త హోమం, మహా పూర్ణాహుతి పూజలను సాంప్రదాయ బద్ధంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూర భద్రినాథ్, ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ, నర్సిరెడ్డి, రాఘవరెడ్డి, రావుల సుధాకర్ గౌడ్, బాలస్వామి పాల్గొన్నారు.

ఆదరించి గెలిపించాలి



మాట్లాడుతున్న రాకేష్ రెడ్డి

భువనగిరి క్రైమ్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో తనను ఆదరించి గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి పట్టణంలోని బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఏవీ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణించేదెలా..?



రామన్నపేట : జనంపల్లి-ఉత్తటూరు గ్రామాల మధ్య కంకరతేలిన రోడ్డు

రామన్నపేట : మండలంలోని జనంపల్లి-ఉత్తటూరు గ్రామాల మధ్య గల మెటల్‌రోడ్డు కంకర తేలి అధ్వానంగా తయారైంది. దీంతో ఈ గ్రామాల మధ్య రాకపోకలకు సాగించేందుకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డంతా కంకర తేలి గుంతలమయంగా మారడంతో ఉత్తటూరు గ్రామస్తులు వనిపాకల, చిట్యాల మీదుగా మండలకేంద్రానికి చేరుకుంటున్నారు. ఎన్నికల సమయంలో బీటీ రోడ్డు వేస్తామని హామీలు ఇస్తున్న ప్రజాప్రతినిధులు ఆ తర్వాత పట్టించుకోవడంత లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి జనంపల్లి-ఉత్తటూరు గ్రామాల మధ్య బీటీరోడ్డు వేయాలని కోరుతున్నారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ..

- పెట్రోల్ ట్యాంక్ పేలి దగ్ధమైన బైక్
- దంపతులకు తీవ్రగాయాలు



దగ్ధమైన బైక్

చౌటుప్పల్: బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. అంతేకాకుండా బైక్ పెట్రోల్ ట్యాంక్ పేలి మంటలు చెలరేగాయి. ఈ ఘటన 65వ నంబర్ జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామానికి చెందిన కాళిక శ్రీనివాస్(59), అతడిని భార్య విజయలక్ష్మి(49) హైదరాబాద్‌లోని చార్మినార్ ప్రాంతంలోని ఉప్పుగూడలో అద్దెకు ఉంటున్నారు. అక్కడే శ్రీనివాస్ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సాగిస్తున్నాడు. మూడు నెలల క్రితం దంపతులు తమ స్వగ్రామానికి వెళ్లారు. గురువారం తిరిగి బైక్‌పై హైదరాబాద్‌కు వస్తుండగా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట సమీపంలోని రామాలయం ఆర్చీ ముందు లారీ వెనుక నుంచి వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో దంపతులిద్దరూ రోడ్డుపై ఎగిరిపడడంతో తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో బైక్‌ను లారీ కొంతదూరం ఈడ్చుకెళ్లింది. ఆ సమయంలో బైక్ పెట్రోల్ ట్యాంక్ పేలడంతో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. బైక్ పూర్తిగా దగ్ధమైంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల కుమారుడు అవినాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



వలిగొండ : రైతులతో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్



భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు



బొమ్మలరామారం : డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అంజేస్తున్న నాయకులు

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. గురువారం మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలోని ధాన్యాన్ని రైస్ మిల్లుల యజమానులు ఏ గ్రేడుకు బదులు బీ గ్రేడుగా పరిగణించి రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైస్ మిల్లు యజమానులు తరుగు పేరుతో క్వింటాలుకు 5 కిలోల చొప్పున కోత విధించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వాతావరణ శాఖ అధికారులు వర్షాలు రాబోతున్నాయని హెచ్చరికలు చేసిన అధికారులు మాత్రం ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడం లేదని వాపోయారు. వర్షాలు కురిస్తే రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అధికారులు రైస్ మిల్లుల యజమానులతో మాట్లాడి లారీల కొరత, గన్ని బ్యాగుల కొరత తీర్చి ధాన్యం ఎగుమతులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, తుర్కపెల్లి సురేందర్, రాం చంద్ర, మెరుగు వెంకటేశం, నర్సింహ, ఏలే కృష్ణ, ముత్యాలు, సత్తిరెడ్డి, రాజు, నాగరాజు, స్వామీ, సాయి రెడ్డి, సత్యరాములు, జ్యోతి బసు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయొద్దు

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేయొద్దని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రసాదం విష్ణు అన్నారు. గురువారం మండలంలోని భీమనపల్లిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం, మరోవైపు అకాల వర్షంతో ధాన్యం తడిసి మొలకెత్తుతుందని అన్నారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే కొనుగోళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, కల్కూరి భిక్షపతి, గూని మల్లేశ్, భిక్షపతి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

బొమ్మలరామారం : ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరగడంతోనే రైతులు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారన్నారు.అకాల వర్షంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ చారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పున్నమ్మ, నర్సింహ, మల్లేష్, రమేష్, నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి బోనస్ ఇవ్వాలని రాస్తారోకో



సంస్థాన్ నారాయణపురం : రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సంస్థాన్ నారాయణపురం: దొడ్డు రకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.500లు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ నర్రి నర్సింహ మాట్లాడుతూ సన్న వరి ధాన్యానికే రూ.500బోనస్ ఇస్తాననడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరాముల నరసింహ్మా, జక్కడి యదిరెడ్డి, సిద్ధగోని శ్రీను, బోడ రాజు, తెలంగాణ బిక్షం, వీరమల్ల జంగయ్య, లక్ష్మారెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, సుర్వియాదయ్య, పాండురంగనాయక్, స్వామి, రమేష్, ఉప్పల శ్రీను, వడ్డేపల్లి రాములు, వెంకటేష్, రమేష్, చంద్రశేఖర్, శ్రీను పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

తుర్కపల్లి: కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం ఎదుట చేపట్టినున్న ధర్నాను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వానాకాలం సమీపిస్తున్న ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదన్నారు. కొనుగులు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, రైతులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ



అడ్డగూడూరు: అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది



ఆత్మకూరు(ఎం) : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఆధ్వర్యంలో గురువారం జాతీయ డెంగి దినోత్సవాన్ని నివారించారు. మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలోవైద్యాధికారి విలియం కేర్, సిబ్బంది సాంబులమ్మ, కరుణాకర్, సునీ, మరియమ్మ, స్వప్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



చెక్కు అందజేస్తున్న శ్రీపాల్ రెడ్డి

వలిగొండ : మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నర్సింహ ఇటీవల మృతి చెందాడు. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. పీఆర్‌టీయూ తరపున లక్ష రూపాయల ఆర్థిసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రగోతం రెడ్డి, బీరెలి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీలు పూల రవీందర్, మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వట్టిపెల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

సమస్యలను పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం): చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మగ్గం మీద ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులు చాలా మంది ఉన్నారన్నారు. కార్మికుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను పునఃప్రారంభించడంతో పాటు నూతన పథకాలను అమలు చేయాలని కోరారు. ఆయన వెంట చేనేత కార్మిక సంఘం నాయకులు సుల్తాన్ పురుషోత్తం, నోముల యాదగిరి, ఎలగందుల మహేష్, గాడిపెల్లి యాదగిరి పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం

గుండాల: వరంగల్-నల్లగొండ- ఖమ్మం జిల్లాల ప ట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని అనంతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో శాసన మండలికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తుమ్మ డెన్నిస్‌రెడ్డి, రాజరత్నం, యాదగిరి గౌడ్, సోమనర్సయ్య, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు